www.prajasakti.com
ప్రజాశక్తి
ఆదివారం 28 జనవరి 2024
5
చిత్తూరు

# స్పందన భవన నిర్మాణం పూర్తి చేయండి

**జెడ్పి సీఈవో ప్రభాకర్‌రెడ్డి**

**ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్:** జిల్లా కలెక్టరేట్ ఆవరణంలో నిర్మిస్తున్న స్పందన భవనాన్ని త్వరగా పూర్తి చేయాలని జిల్లా పరిషత్ సీఈవో ప్రభాకర్‌రెడ్డి ఆదేశించారు. శనివారం భవననిర్మాణాన్ని ఆయన పరిశీలించారు. స్పందన భవన నిర్మాణ పనులను నాణ్యతతో కూడిన మెటీరియల్స్ ఉపయోగించి, త్వరితగతిన పూర్తిచేసి, వినియోగం లోకి తేవాలని ఇంజనీరింగ్ అధికారులకు, కాంట్రాక్టర్లను ఆదేశించారు.

స్పందన భవన నిర్మాణాన్ని పరిశీలిస్తున్న జెడ్పి సీఈవో

# చావో రేవో తేల్చుకుంటాం..!

## అటవీ కార్మికుల నిరవధిక దీక్ష ప్రారంభం

## వెల్లువెత్తిన ప్రజాసంఘాల సంఘీభావం

**మేము సైతం: భూమన్, రాయలసీమ అధ్యయనాల సంస్థ అధ్యక్షులు**

అటవీ కార్మికుల పోరాటం న్యాయమైంది. పలుమార్లు నేనూ ఉన్నతాధికారులతో మాట్లాడాను. సిఐటియు ఆధ్వర్యంలోనూ పోరాడుతూనే ఉన్నారు. విజ్ఞప్తులు చేస్తున్నా యాజమాన్యం పట్టించుకోకపోవడం అమానుషం. సమస్య పరిష్కరించని పక్షంలో నేను సైతం దీక్షలో పాల్గొనాల్సి వస్తుంది.

**ప్రజాశక్తి - తిరుపతి**

ఒకటి కాదు రెండు కాదు 38 నెలలుగా రిలేదీక్షలు చేస్తూ పోరాడుతూనే ఉన్నాం..విసిగిపోయాం.. అలిసిపోయాం.. అయినా టిటిడికి కనికరం లేదు.. శ్రీవారి చెంత అధర్మం రాజ్యమేలుతోంది.. చావోరేవో తేల్చుకుంటాం' అంటూ టిటిడి అటవీ కార్మికులు తొమ్మిది మంది సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి నేతృత్వంలో నిరవధిక దీక్షలకు పూనుకున్నారు. మాజీ ఎంపి పెనుమల్లి మధు, మాజీ ఎంఎల్‌సి విఠపు బాలసుబ్రమణ్యం, రాయలసీమ అధ్యయనాల సంస్థ అధ్యక్షులు భూమన్,విశ్రాంత న్యాయమూర్తి గుర్రప్ప, సిపిఎం జిల్లా కార్యదర్శి వి.నాగరాజు, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.హరినాథరెడ్డి, రిపబ్లికన్ పార్టీ నేత పి.అంజయ్య, జనసేన నేత కిరణ్‌రాయల్, సిపిఐఎంఎల్ నేత ఆర్.హరిక్రిష్ణ, ఆప్ నేత నాగేష్, బిఎస్‌పి నేత విజయ్‌కుమార్ దీక్షల్లో ఉన్న నేతలకు పూలమాలలు వేసి శిబిరాన్ని ప్రారంభించారు.

టిటిడి అటవీ కార్మికులకు మద్దతుగా కందారపు మురళి చేపట్టిన నిరవధిక దీక్షలో అటవీ కార్మికుల యూనియన్ నేతలు కె. సురేష్, బి ఈశ్వర్ రెడ్డి, ఏ. పురుషోత్తం, బి. మునికష్ణయ్య, ఏ. కష్ణమూర్తి, ఆర్. విశ్వనాథం, ఏ. రామ్మూర్తి రెడ్డి, వై. శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఎపిడబ్ల్యుజెఎఫ్ మద్దతు

ఈ కార్యక్రమంలో మాజీ టౌన్ బ్యాంక్ ఛైర్మన్ టిజీ వెంకటకష్ణ, పూర్వ విద్యార్థుల సంఘం నేతలు అర్జున్, జయచంద్ర, శ్రీనివాసులు, సిఐటియు నేతలు టి.సుబ్రహ్మణ్యం, కే. వేణుగోపాల్, ఆర్ లక్ష్మీ, ప్రసాదరావు, వాణిశ్రీ, పద్మలీల, పుల్లయ్య, మునిరాజ, బుజ్జీ, టీటీడీ నేతలు ప్రసాదరావు, వెంకటేష్, పద్మనాభం తదితరులు పాల్గొన్నారు.

**నిరవధిక దీక్షలకు పాత్రికేయుల మద్దతు**

అటవీ కార్మికుల నిరవధిక దీక్షకు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ తిరుపతి జిల్లా శాఖ మద్దతు ప్రకటించింది. సీనియర్ జర్నలిస్టు శ్రీధర్, వళిగళం గోపి, సిఎస్ ప్రసాద్, వాణి తదితరులతో పాటు పలువురు పాత్రికేయులు సంఘీభావం ప్రకటించారు.

### చావోరేవో తేల్చుకుంటాం : వై.శ్రీనివాసులు

న్యాయం కోసం దశాబ్దాల తరబడి పోరాటం చేసి అలిసిపోయాం. మూడేళ్లుగా డిఎఫ్ఒ కార్యాలయం వద్ద దీక్షలు చేపట్టినా మావైపు కన్నెత్తి కూడా చూడలేనంత బిజీగా పాలకమండలి పెద్దలు ఉన్నారు. మాకు ఓపిక నశించింది. చావోరేవో తేల్చుకోడానికి సిద్ధమయ్యాం. న్యాయం జరిగేంత వరకూ ఉద్యమిస్తాం. వెనుకంజ వేసే ప్రసక్తే లేదు.

### కార్పొరేషన్‌లో కలపడం న్యాయమా? : ఈశ్వర్‌రెడ్డి

అటవీ విభాగంలో పనిచేస్తున్న 362 మంది కార్మికులకు వెంటనే టైం స్కేల్ వర్తింపజేయాలని 2019లో టిటిడి పాలకమండలి తీర్మానించింది. యాజమాన్యం సూచన మేరకే సొసైటీలు ఏర్పాటు చేసుకున్న తమను కాదని కేవలం 162 మందికి మాత్రమే ఏకపక్షంగా పర్మినెంట్ చేసి మిగిలిన రెండు వందల మందిని కార్పొరేషన్‌లో కలిపేందుకు నిర్ణయించారు. టిటిడికి ఇది తగునా?

### జూనియర్లను పర్మనెంట్ చేయడమేంటి?: ఎ.కృష్ణమూర్తి

టిటిడి ఫారెస్ట్ విభాగంలో 30 ఏళ్లుగా పనిచేస్తున్న సీనియర్లను పక్కనపెట్టి పదేళ్లపాటు బ్రేకప్ సర్వీసు ఉన్న వారిని పర్మినెంట్ చేయడమేంటి?. అధికార పార్టీ పెద్దలకు అనుకూలంగా ఉన్న వాళ్లను మాత్రమే రెగ్యులరైజ్ చేసి నిస్వార్థంగా, నిజాయితీగా పని చేస్తున్న మా పొట్ట కొట్టడం దుర్మార్గం కాదా?. ఇప్పటికైనా అధికారులు తీరు మార్చుకొని మాకు న్యాయం చేయాలి. లేకుంటే తగిన మూల్యం తప్పదు.

### మాపై కరుణ లేదాయె: రామ్మూర్తి రెడ్డి

తాను కార్మిక పక్షపాతి అని చెప్పుకునే టిటిడి చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డికి మాపై కరుణ లేక పోతోంది. ఆయన బాధ్యతలు చేపట్టి ఐదు నెలలు అవుతున్నా, ప్రతిరోజు ఆయన మా దీక్షాస్థలి నుంచే వెళుతున్న మా కార్మికుల గోడు ఆయనకు పట్టడం లేదు. ఆయన తనయుణ్ణి ఎమ్మెల్యేగా గెలిపించమని తిరుపతి నగరం అంతా తిరుగుతున్న ఆయనకు మా దగ్గరకు వచ్చేందుకు తీరిక దొరకకపోవడం దారుణం.

### కార్మికుల కడుపు మండుతోంది: సురేష్

మూడు దశాబ్దాలుగా శ్రీవారినే నమ్ముకుని సేవలందిస్తున్న అటవీ కార్మికుల గోడు పట్టించుకోకుండా వ్యవహరిస్తున్న టీటీడీ యాజమాన్యం నిర్లక్ష్య వైఖరి, అధికారుల పక్షపాత ధోరణి చూస్తుంటే మా కడుపు రగిలిపోతోంది. స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి హామీ ఇచ్చినా, టిటిడి బోర్డులో తీర్మానాలు జరిగినా, రాష్ట్ర హైకోర్టు ఆదేశాలు ఇచ్చినా, మాకు మాత్రం న్యాయం జరగలేదు. మాకు న్యాయం జరిగేంత వరకు వెనుకడుగు వేయబోము.

### మూడేళ్లుగా రోడ్డుపైనే ఉన్నాం: పురుషోత్తం

ఆ వెంకన్న స్వామినే నమ్ముకుని పనిచేస్తున్న మేము మూడేళ్లుగా మా కుటుంబాలతో సహా, పసి బిడ్డలను ఎత్తుకుని న్యాయం కోసం రోడ్డుపైనే పడి ఉన్నాం. ఐఏఎస్, ఐపీఎస్, పాలకమండలి పెద్దలు, ఎమ్మెల్యేలు మారుతున్నా మా సమస్యలు మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారింది.కార్మిక పోరాటానికి భయపడి బోర్డు సమావేశాన్ని సైతం కన్యాకుమారిలో జరుపుకున్న రోజుల్ని పాలక పెద్దలు మర్చిపోకూడదు.

### మాది ధర్మపోరాటం: ముని కృష్ణయ్య

ధర్మో రక్షో రక్షతి అని నిత్యం ప్రచారం చేసే తిరుమల తిరుపతి దేవస్థానం పై అటవీ కార్మికులు చేస్తున్నది ధర్మపోరాటమే. అందుకే అన్ని రాజకీయ పక్షాలు ప్రజా సంఘాలు కార్మిక నేతలు నగరవాసులు పెద్ద ఎత్తున మా ఈ పోరాటానికి సంఘీభావం తెలిపారు. తిరుమలలో అధర్మ పాలన సాగిస్తున్న ఈ అధికారులు, పాలకులకు కనువిప్పు కలిగేలా మాయి పోరాటం ఉండబోతోంది. ఎర్ర జెండా ఉందన్న ధైర్యంతోనే మా ఈ 200 కుటుంబాలు ధర్మపోరాటానికి సిద్ధమై ఆమరణ దీక్షలకు దిగాము.

### న్యాయం గెలిచేవరకూ పోరాటం : విశ్వనాథం

న్యాయం కోసం అవిశ్రాంతంగా పోరాడుతున్న మా అటవీ కార్మికుల గాథలు చూసి చలించిపోయి మాకు అండగా నిలిచిన, నిలుస్తున్న అన్ని రాజకీయ పార్టీలకు, ప్రజా సంఘాల నేతలకు, కార్మిక నేతలకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాం. మా సమస్య పరిష్కారం అయ్యేంతవరకు మా వెన్నంటే ఉండి, అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించాలని అభ్యర్థిస్తున్నాం. న్యాయం గెలిచి తీరుతుందన్న నమ్మకం మాకుంది. స్వయానా రిటైర్ జడ్జే కోర్టులో సైతం న్యాయం తప్పక గెలుస్తుందని చెప్పారు.

### సిఎంకు లేఖ రాస్తా : పి.మధు

టీటీడీలో హెల్త్ విభాగంలోనూ, ఎఫ్ఎంఎస్ విభాగంలోనూ పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను తొలగించడానికి టెండర్లలో కొత్త నిబంధనల వల్ల కార్మికులు నష్టపోతారని, శనివారం తిరుపతికి విచ్చేసిన మాజీ రాజ్యసభ సభ్యులు పి. మధుకు సిఐటియు నేతలు వినతి పత్రం సమర్పించారు. నేతలు టి సుబ్రహ్మణ్యం, కే వేణు, పి బుజ్జి, టిటిడి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నేతలు ఎన్. రఘు, డి .పార్థసారథి రెడ్డి నిబంధనలను వివరించారు. కొత్త నిబంధనల వల్ల ప్రస్తుతం పనిచేస్తున్న కార్మికులు వీధుల పాలు కాక తప్పదని ఆవేదన వ్యక్తం చేశారు. మాజీ రాజ్యసభ సభ్యులు పి మధు మాట్లాడుతూ నిబంధనలపై సిఎంకు లేఖ వస్తానని తెలిపారు.

# ఓట్ల పండగ

**ప్రజాశక్తి - చిత్తూరు అర్బన్:** ఈ ఏడాది భోగి, సంక్రాంతి, కనుమతో పాటు అదనంగా ఓట్ల పండగొచ్చేంది... అధికార, ప్రతిపక్ష పార్టీలు ఓటర్లను ప్రసన్నం చేసుకొనేందుకు గడపగడపకు తిరుగుతూ నానా తంటాలు పడుతున్నారు. అధికారపార్టీ ఐదేళ్లపాటు చేసిన అభివృద్ధి కార్యక్రమాలను జనంలోకి తీసుకెళ్లి లబ్ధిపొందాలని ప్రయత్నిస్తుంటే..... ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్ సర్కార్ ఐదేళ్లపాటు వ్యవస్థల్ని నాశనం చేసిందంటూ, ప్రభుత్వ వైఫల్యాలను జనం ముందు పెడుతున్నారు. ఇరు పార్టీల్లో ఇప్పటికే ఇంఛార్జుల నియామకం వారు టికెట్టును ఆశ్రయిస్తున్న ఆశావాహులు ఓటర్ల వేటలోపడ్డారు. జిల్లాలో తమకే టిక్కెట్ కేటాయిస్తారో అంటూ జనసైనికులు ఎదురుచూపులు తప్పడం లేదు.

**ఓటర్ల తుది జాబితా వచ్చేసింది...**

జిల్లాలోని ఏడు నియోజకవర్గాలు, ఓ పార్లమెంట్ స్థానానికి ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు జిల్లాలోని నియోజకవర్గాల వారిగా పుంగనూరు 2,37,803, నగరి 2,01,447, జీడి నెల్లూరు 2,04,635, చిత్తూరు 200822, పూతలపట్టు 2,19, 966, పలమనేరు 2,66,935, కుప్పం 2,23,104 మంది ఓటర్లు ఉన్నారు. జిల్లా వ్యాప్తంగా చూస్తే 15,54.712 మంది ఓటర్లుగా ఉన్నారు. వచ్చే నెల ఎన్నికల నోటిఫికేష్ విడుదల కానున్న నేపథ్యంలో అధికార, ప్రతిపక్ష పార్టీలను టికెట్లు ఆశిస్తున్న వారు ప్రజలో ప్రచారాన్ని మొదలట్టేశారు. ఓటర్లను ఆకట్టుకొనేందుకు ఉన్న అన్ని మార్గాలను అన్వేశిస్తూ గిఫ్టల పేరుతో భారీగా ఖర్చు చేస్తున్నారు. సంక్రాంతి కానుకల పేరుతో పోటాపోటీగా నిత్యావసర సరుకులు పంపిణీ చేసిన నేతలు తమ పార్టీకే ఓటు వేయాలంటూ ద్వితీయ శ్రేణి నాయకత్వంతో సంకేతాలు పంపారు. మరో వైపు ఓటరు నాడి ఎలా ఉందో తెలుసుకొనేందుకు ప్రాంతాల వారీగా సన్నిహితంగా ఉన్న నేతలు, కార్యకర్తల ద్వారా ఏ ఇంట్లో ఎన్ని ఓట్లున్నాయి... ఎవరి వేసే అవకాశముంది... మనకే ఓటు వేయాలంటే ఏం చేయాలనే సర్వేలు చేసుకుంటూ లెక్కలేసుకుంటున్నారు.

**కులాల వారీగా అంచనాలు.....**

ఎన్నికలకు ముందే అధికార, ప్రతిపక్ష పార్టీలు కూలాల వారీగా సమావేశాలు నిర్వహించి పార్టీ విజయం కోసం పనిచేయాంటూ విజ్ఞప్తులు చేశాయి. ఆయా నియోజకవర్గాలో తమ కులానికి చెందిన ఓటర్లు అధికమంటూ కులసంఘాల నేతలు బేరసారాలు మొదలెట్టేశారు. ఏది ఏమైన్నప్పటికీ జిల్లాలో రాజకీయ వేడి రాచుకుంటోంది. అధికార, ప్రతిపక్ష పార్టీలకు చెందిన నేతలు, ప్రజాప్రతినిధులపై ఆరోపనులు- ప్రత్యారోపనులు పెరిగాయి. మే గెలుస్తాం... మేమే గెలుస్తాం అంటూ ఎవరికి వారు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఓటరు నాడి తెలియాలంటే ఎన్నికల తుది ఫలితాలు వచ్చేంత వరకు వేచి చూడాలి.

## హోంగార్డ్‌కు ఉన్నతాధికారుల పరామర్శ

సల్మాను పరామర్శిస్తున్న పోలీస్ ఉన్నతాధికారులు

**ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్:** ఈ నెల 24వ తేదీన ఇంటి తగాదాలు కారణంగా మరిది చేతిలో గాయపడిన హోమ్ గార్డ్ సల్మాను శనివారం కర్నూల్ రేంజ్ హోంగార్డ్ కమాండెంట్ మహేష్, సౌత్ రేంజ్ హోంగార్డ్ డిఎస్‌పి చిరంజీవి, చిత్తూరు హోంగార్డ్ ఆర్ఐ భాస్కర్‌లు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సల్మాను పరామర్శించారు. ఆరోగ్యం ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. అనంతరం రెండవ పట్టణ ఇన్స్పెక్టర్ ఉలసయ్యతో కేసు పూర్వాపరాల గురించి అడిగి తెలుసుకొని కేసును త్వరితగతిన పూర్తిచేయాలని గాయపడిన సల్మాకు భరోసా ఇస్తూ డిపార్ట్మెంట్ తరపున ఎటువంటి సహాయం కావాలన్న తాము ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని తెలియజేశారు.

## ఫ్రైడే.. డ్రైడే తప్పక పాటించాలి

**మలేరియా అధికారి శ్రీనివాసులు**

**ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్:** జిల్లా వైద్యఆరోగ్యశాఖ మలేరియా అధికారి శ్రీనివాసులు శనివారం నగర పరిధిలోని 47వ వార్డు సంతపేట కాలనీలో నిల్వ ఉన్న నీటిలో ఉన్న లార్వాలపై విస్తత తనిఖీ చేశారు. ఇండ్ల పరిసరాలలో నీరు నిలవలేకుండా ఎప్పటికప్పుడు శుభ్రపరచుకోవాలని తెలపాలన్నారు. బిందెలు, తొట్టెలు, డ్రమ్ములపై మూత లేకుంటే దోమల వృద్ధి చెంది డెంగీ, మలేరియా, వంటి విషజ్వరాలు వ్యాప్తి చెందే ప్రమాదం ఉందని అన్నారు. కనుక ప్రజలందరూ ఫ్రైడే డ్రైడే తప్పక పాటించాలన్నారు. అంతేకాకుండా దోమతెరలు వాడాలని, పచ్చి వేపాకు పొగ వేసుకోవాలని, చంటి బిడ్డలకు వెచ్చటి దుస్తులు ధరించాలని, కాచి వడగట్టిన నీరు తాగాలని సూచించారు. ఎవరికైనా జ్వరం లక్షణాలు కనిపిస్తే వెంటనే హెల్త్‌సెంటర్‌లోకానీ దగ్గరలో ఉన్న ఆరోగ్య కేంద్రంలో కానీ రక్తపరీక్షలు చేయించుకోవాలన్నారు. సబ్‌యూనిట్ అధికారులు పీరు సాహెబ్, రామకష్ణ, కోకిల హెల్త్ సెక్రెటరీ, ఆశా కార్యకర్తలు, వాలంటీర్లు పాల్గొన్నారు.

## 'ప్రేమించి పెళ్లి చేసుకున్నాం.. రక్షణ కల్పించండి'



**ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్:** ప్రేమించి పెళ్లి చేసుకున్నాం... రక్షణ కల్పించండి.. అంటూ గుడిపాల మండలం నరహరిపేట పోస్ట్ వసంతాపురం పంచాయతీ చెరువు ముందర ఊరుకు చెందిన ఓ ప్రేమజంట శనివారం మీడియాను ఆశ్రయించింది. చిత్తూరు ప్రెస్‌క్లబ్‌లో వారు మాట్లాడుతూ డిగ్రీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న కాంచన, భరత్‌కుమార్ ప్రేమించి వివాహం చేసుకున్నట్లు తెలిపారు. వీరి కులాలు వేరు కావడంతో అమ్మాయి తల్లిదండ్రులు, బంధువులు, పెద్దలు వీరి వివాహానికి అంగీకరించడం లేదని, తమకు రక్షణ కల్పించాలని కోరారు. అమ్మాయి బంధువుల నుంచి ప్రాణహాని ఉందని తమకు రక్షణ కల్పించాలని కోరారు.

# పెండింగ్ కేసులు త్వరగా పరిష్కరించాలి: హైకోర్టు జడ్జి

**ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్:** జిల్లాలోని వివిధ కోర్టులలో పెండింగ్‌లో ఉన్న వివిధ రకాల కేసులను త్వరితగతిన పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి, చిత్తూరు జిల్లా పరిపాలనా న్యాయమూర్తి జస్టిస్ రావు రాఘనందన రావు పేర్కొన్నారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఇ.బీమారావుతో కలసి శనివారం ఉదయం జడ్పీ మీటింగ్ హాల్‌లో అడ్మినిస్ట్రేషన్ సివిల్, క్రిమినల్ కేసుల పరిష్కారంకు సంబంధించి ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని జ్యూడిషియల్ ఆఫీసర్స్‌కు నిర్వహించిన కాన్ఫరెన్స్‌లో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో వివిధ కోర్టులలో పెండింగ్‌లో ఉన్న వివిధ రకాల కేసులను త్వరగా పరిష్కరించాలని సంబంధిత జ్యూడిషియల్ ఆఫీసర్స్‌ను ఆదేశించారు. ఎక్కువ కేసులు పరిష్కరించిన న్యాయ మూర్తులను ఈసందర్భంగా అభినందించారు. సివిల్, క్రిమినల్ కేసులు పరిష్కారం కోసం అవసరం అయ్యితే విశ్రాంతి న్యాయమూర్తులు సలహాలు సూచనలు తీసుకొని కేసులో పరిష్కరించాలన్నారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ జిల్లా న్యాయసేవా అధికార సంస్థ, 13 మండల న్యాయసేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో లోక్‌అదాలత్, జాతీయ లోక్‌అదాలత్ నిర్వహించి వివిధ రకాల కేసులను పరిష్కరించడం జరిగిందన్నారు. జిల్లాలో కోర్టు భవనాలు, జడ్జిల క్వాటర్స్ నిర్మాణాల పనులకు సంబంధించి వివరాలను హైకోర్టు జడ్జికి వివరించారు. అంతకు ముందు రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి, చిత్తూరు జిల్లా పరిపాలనా న్యాయమూర్తి జస్టిస్ రావు రాఘనందన రావును జిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన్, జిల్లా ఎస్పీ వై.రిశాంత్ రెడ్డి, జడ్పీ సీఈఓ ఎం.ప్రభాకర్ రెడ్డి, ఆర్డీఓ చిన్నయ్య, ఆర్ అండ్ బి అతిథి గహంలో మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్చాన్నాఇ అందజేసి సన్మానించారు. జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి డాక్టర్ ఐ.కరుణ కుమార్, పొక్స్ కోర్టు జిల్లా జడ్జి శాంతి, 8వ అదనపు జిల్లా జడ్జి ఎస్.శ్రీదేవి, అదనపు సీనియర్ సివిల్ జడ్జి ఎస్‌పిడి. వెన్నెల, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి డి.ఉమాదేవి, 1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి మాధవి, 3వ అదనపు 1వ తరగతి మేజిస్ట్రేట్ ఎస్.శ్రీనివాస్ మూర్తి, 4వ అదనపు జ్యూడిషియల్ మేజిస్ట్రేట్ షేక్.బాబజాన్, స్పెషల్ జ్యూడిషియల్ మేజిస్ట్రేట్ కీర్తన, ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని అదనపు సీనియర్, జూనియర్ జడ్జీలు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న రావు రఘునందనరావు

చిత్తూరు న్యాయవాదుల సంఘం సభ్యుల సమస్యలను హైకోర్టు కమిటీ దష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి, చిత్తూరు జిల్లా పరిపాలనా న్యాయమూర్తి జస్టిస్ రావు రాఘనందన రావు తెలిపారు. శనివారం మధ్యాహ్నం జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఇ.బీమరావు, జిల్లా న్యాయసేవ అధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జి డాక్టర్ ఐ.కరుణ కుమార్‌లతో కలసి చిత్తూరు న్యాయవాదుల సంఘం సభ్యుల ఆహ్వానం మేరకు చిత్తూరు న్యాయవాదుల సంఘంకు భవనాన్ని సందర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయవాదుల సమస్యలు గురించి తనకు తెలుసునని ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని వివిధ న్యాయవాదుల సంఘాల సభ్యులు చెప్పిన సమస్యలను రాష్ట్ర హైకోర్టు కమిటీ దష్టికి తీసికెళ్లడం జరుగుతుందన్నారు. ఫిబ్రవరి నెల చివరకల్లా జిల్లా కోర్టు భవన నిర్మాణ పనులు పూర్తి చేయాలన్నారు. జిల్లా కోర్టు సముదాయం నూతనంగా నిర్మిస్తున్న కోర్టు భవనం నిర్మాణ పనులను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ నాణ్యతతో కూడిన పరికరాలను ఉపయోగించి పనులు పూర్తిచేసి ఫిబ్రవరి నెల చివరకల్లా జిల్లా కోర్టు భవనాన్ని అందజేయాలని ఆర్ అండ్‌బి అధికారులను ఆదేశించారు. కోర్టు భవనంలో జరుగుతున్న పనులు, వాటికి ఉపయోగిస్తున్న వివిధ రకాల వస్తువులు, కోర్టు హాల్స్, లిఫ్ట్ నిర్మాణ పనులు, కేసుల పరిష్కారం కోసం కోర్టు వచ్చే వారికి తాగునీరు సౌకర్యాలకు సంబంధించి జరుగుతున్న పనులను సకాలంలో పూర్తి చేసి అందజేయడం జరుగుతుందని ఆర్ అండ్ బి అధికారులకు జడ్జికి వివరించారు. అనంతరం జిల్లా కోర్టు ఆవరణలో ఉన్న రికార్డుల గదులను పరిశీలించిన సందర్భంగా పాత రికార్డుల వివరాలను గురించి జిల్లా న్యాయమూర్తి హైకోర్టు జడ్జికి వివరించారు.

# తొమ్మిది మందికి జాతీయ నంది పురస్కారం

**ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్:** ఉమ్మడి చిత్తూరు జిల్లా వాసులు తొమ్మిదిమంది జాతీయ స్థాయి నంది, సేవా రత్న పురస్కారాలు అందుకున్నారు. శనివారం హైదరాబాదు రవీంద్ర భారతిలో అభిలాష హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ 4వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన ఈ పురస్కార ప్రధానోత్సవంలో రేణిగుంటకు చెందిన ఎంఏ జబ్బార్ ట్రస్ట్ నిర్వాహకులు, సామాజిక, ధార్మిక, కళారంగ సేవకులు, ప్రోత్సాహకులు డాక్టర్ షేక్ ఫరీద్ బాబా, హసీనాబాను జాతీయ సేవారత్న పురస్కారం, పీలేరుకు చెందిన అంతర్జాతీయ బహుభాషా నాటక రంగ కళాకారుడు ఖాదర్ బాష షేక్, జర్నలిజం, మాస్ కమ్యూనికేటర్, ఫైన్ ఆర్ట్స్ కమ్యూనికేటర్ డాక్టర్ తుంగ యోగేష్ బాబు, లైట్ మ్యూజిక్, జానపద గాయని, మోటివేటర్ గండికోట ప్రమీల, నటరాజ కూచిపూడి కళామందిరం నిర్వాహకురాలు, ప్రముఖ నత్య కళాకారిణి హరితా నగేష్, పుంగనూరుకు చెందిన ప్రముఖ గాయని, రచయిత్రి, యాంకర్ స్రవంతి, ఉపాధ్యాయుని, రచయిత్రి గాయత్రిదేవి, గాయకులు ఎం.నారాయణస్వామి నంది పురస్కారాలను అందుకున్నారు. ఈకార్యక్రమానికి ప్రముఖ సీనియర్ సినీనటి పూర్ణిమ రత్నం, సినిమా నిర్మాతలు రామ సత్యనారాయణ, టీవీ షో ప్రొడ్యూసర్ కపిల్‌దేవ్, ప్రముఖ జ్యోతిష్య పండితులు దైవజ్ఞ శర్మ, రుద్రమదేవి సెల్ఫ్ డిఫెన్స్ అకాడమీ వ్యవస్థాపకురాలు లక్ష్మీ సామ్రాజ్యం, అభిలాష హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు డాక్టర్ ఎస్. సరోజనమ్మ, నిర్మాత గుర్రపు విజయ్‌కుమార్ చేతుల మీదుగా ఈ పురస్కారాలు ప్రధానోత్సవం జరిగింది. ఈసందర్భంగా నాటక, సంగీత, నత్య, పలు సేవారంగాలకు చెందిన 60 మందికి నంది, జాతీయ సేవారత్న పురస్కారాలను నిర్వాహకులు ప్రధానం చేశారు.

నంది, జాతీయ సేవా రత్న పురస్కారాలు అందుకున్న ఖాదర్ బాషా

# మెగా డిఎస్‌సి ప్రకటించాలి

**ప్రజాశక్తి - తిరుపతి టౌన్**

రాష్ట్ర ప్రభుత్వం గత నాలుగేళ్లుగా అదిగో డీఎస్సీ ఇదిగో డీఎస్సీ అంటు నిరుద్యోగులను నయవంచన చేసిందని, మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని విజయవాడ ధర్నా చౌక్ వద్ద 36 గంటల నిరసన దీక్షలు చేపట్టారు. ఈ దీక్షను తూర్పు పశ్చిమగోదావరి జిల్లా శాసన మండలి సభ్యులు ఐ.వెంకటేశ్వర రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్ జయచంద్ర రాష్ట్రంలో 1.88లక్షల ఉపాధ్యాయులు ఉండాల్సిన చోట కేవలం 1. 69లక్షలు మాత్రమే ఉన్నారని, దాదాపు 18,520 ఖాళీగా ఉన్నాయని, ఇవే కాక ఈనెల చివరి నాటికి మరో 5వేలమంది ఉపాధ్యాయులు రిటైర్ అవుతున్నరని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం 117జీవో పేరుతో మరో 10వేల ఉపాధ్యాయ పోస్టులను రద్దు చేసిందని గుర్తు చేశారు. తెలుగు మీడియం తీసివేసి 15వేల ఉపాధ్యాయ పోస్టులను రద్దు చేసిన ఘనత జగన్మోహనరెడ్డి ప్రభుత్వానిదే అన్నారు. టిటిడి విద్యాసంస్థల్లోనూ ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.

## 30న 'ఆసరా చెక్కు' పంపిణీ

**ప్రజాశక్తి-గంగవరం:** రాష్ట్ర ప్రభుత్వం డ్వాక్రా మహిళలకు అందజేస్తున్న 4వ విడత వైఎస్సార్ ఆసరా పంపిణీ కార్యక్రమాన్ని ఈ నెల 30న మండల కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు ఎంపిడీవో మర్యకారిజన్‌రెడ్డి తెలిపారు. ఆసరా నిధులకు సంబంధించి చెక్కును అందజేయడం జరుగుతుందని పేర్కొన్నారు. అన్నిశాఖల అధికారులు, వలంటీర్లు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## ఎస్‌టీయూ మండల శాఖ ఎన్నిక

**ప్రజాశక్తి-నగరి:** ఎస్‌టీయూ మండల శాఖ నూతన కార్యవర్గాన్ని శనివారం ఆ సంఘం నాయకులు ఎన్నుకున్నారు. నగరి పీసీఎన్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయవాణి ప్రధాన సంపాదకులు గాజుల నాగేశ్వరరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు హేమచంద్రారెడ్డి, నాయకులు పవన్‌కుమార్‌రెడ్డిల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. గౌరవాధ్యక్షులుగా త్యాగరాజులురెడ్డి, అధ్యక్షులుగా లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శిగా ఊత్తుకోట రాజశేఖర్, ఆర్థిక కార్యదర్శిగా నారాయణస్వామి, సహాధ్యక్షులుగా రమేష్, అదనపు ప్రధాన కార్యదర్శులుగా రామనాధ కుమార్, సురేష్, హేమంత్‌కుమార్, మల్లికార్జున్, ఉపాధ్యక్షులుగా మోహన్‌రామ్, బాబు, విజయసంధ్య, వెంకటేశులు, వై.రమేష్, కార్యదర్శులుగా రవిశేఖర్, సుబ్రమణ్యం, నాధముని, సీపీఎస్ కన్వీనర్‌గా లోకేష్, మహిళా కార్యదర్శులుగా లలిత, వనజ తదితరులను ఎన్నుకున్నారు.

## క్యాలెండర్ ఆవిష్కరణ

**ప్రజాశక్తి-పెద్దపంజాణి:** మండల విద్యా వనరుల కేంద్రంలో ఎస్టియు క్యాలెండర్‌ను మండలశాఖ అధ్యక్షులు బాబురెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బాబురెడ్డి ఈనెల 28న చిత్తూరులో జరగనున్న ఎస్టీయూ జిల్లా కౌన్సిల్ సమావేశానికి, పెద్దపంజాణి మండలం నుండి అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గురుప్రసాద్, రాష్ట్ర నాయకులు జయరామప్ప, సీనియర్ నాయకులు మారెళ్ళ భాస్కర్, నాయకులు నారాయణస్వామి, అంజాద్‌అలీఖాన్, శివప్రకాష్ బాబు, నాగరాజు, చంద్రశేఖర్, లక్ష్మీపతి, శీన, బాలాజీ, బయన్న, మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అపరిచితుల పట్ల తస్మాత్ జాగ్రత్త: ఎస్ఐ

**ప్రజాశక్తి-సోమల:** గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అనుమానం కలిగితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్ఐ వెంకటనరసింహులు అన్నారు. శనివారం ఆవులపల్లి పంచాయతీ రామకృష్ణాపురం గ్రామంలో ప్రజలతో ఆయన సమావేశం నిర్వహించి చట్టాలపై పలు సూచనలను, సలహాలను ప్రజలకు తెలియజేశారు. గ్రామీణ ప్రాంతాల్లో అపరిచిత వ్యక్తులు సంచరిస్తూ ప్రజలను మభ్యపెట్టి మాటల్లో దింపి ఏమైనా మోసగింపు చర్యలు పాల్పడే అవకాశం ఉందని అలాంటి వారి పట్ల అనుమానం వచ్చిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని సూచించారు. ముఖ్యంగా గ్రామంలోని ప్రజలు ఐకమత్యంగా మెలుగుతూ నేరాల నియంత్రణకు పోలీసులకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## విద్యా సామగ్రి పంపిణీ

**ప్రజాశక్తి-వెదురుకుప్పం:** మండలంలోని దేవళంపేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల అంగన్వాడీ విద్యార్థులకు శనివారం దాతలు విద్యా సామాగ్రి పంపిణీ చేశారు. మర్రిపల్లి గ్రామానికి చెందిన అనిల్‌కుమార్, రమ్యకృష్ణ దంపతుల కుమారుడు నిశ్చల్ ఆనంద్ జన్మదిన సందర్భంగా విద్యార్థులకు విద్యా సామగ్రితో పాటు ప్లేట్లు, గ్లాసులు పంపిణీ చేశారు. స్థానిక హెచ్‌ఎం లీలావతి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు దాతలు అందిస్తున్న సాకారం అభినందనీయమన్నారు. అలాంటి వారి సేవ కార్యక్రమాలను విద్యార్థులు, తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఆదర్శ దంపతులను హెచ్‌ఎం శాలువాతో సత్కరించి వారి సేవాభావానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో అంగన్వాడి సిబ్బంది, విద్యా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ చిక్కులు..

**ప్రజాశక్తి-పలమనేరు:** రోజురోజుకూ పెరుగుతున్న ట్రాఫిక్ కారణంగా స్థానిక బజారు వీధిలో ప్రజలకు ఇబ్బంది తప్పడం లేదు. దుకాణాల వద్ద భారీ వాహనాలు నిలిపి అన్‌లోడ్ చేస్తున్న ప్రతిసారీ ఎక్కడి వాహనాలు అక్కడ చిక్కుకుపోతున్నాయి. దీంతో స్థానికులు సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఎక్కడికక్కడ నిలిచిపోతున్న భారీ వాహనాలను సంబంధిత అధికారులు అదుపుచేసి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించాలని స్థానికులు కోరుతున్నారు.

## వేగవంతంగా సీసీ రోడ్డు నిర్మాణం

**ప్రజాశక్తి-నగరి:** మండలంలోని దామరపాక, టీవీ కండ్రిగ గ్రామాల్లో నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. రూ.5.20లక్షల వ్యయంతో 135మీటర్ల మేరా సీసీ రోడ్డు నిర్మిస్తున్నట్లు వైసీపీ నాయకులు తెలిపారు. శనివారం రోడ్డు నిర్మాణ పనులను నాయకులు అరుణాచలం రెడ్డి, గణపతి శెట్టి, హరిరెడ్డి, చంద్రారెడ్డి, క్రిష్ణారెడ్డి, గురుమూర్తి, షణ్ముగ రెడ్డి, సర్పంచ్ రవి తదితరులు పరిశీలించారు.

## రాష్ట్రాభివృద్ధి చంద్రబాబుతోనే: గాలి భాను

**ప్రజాశక్తి-నగరి:** రాష్ట్రాభివృద్ధి జరగాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని నగరి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ గాలి భానుప్రకాష్ అన్నారు. శనివారం మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డులో 'బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ' కార్యక్రమం ద్వారా ఆయన టీడీపీని గెలిపించాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు. టీడీపీ మినీ మ్యానిఫెస్టొని వివరించారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జూనియర్ సివిల్ జడ్జిగా మత్యం రోహిత్

**ప్రజాశక్తి-బంగారుపాళ్యం:** జూనియర్ సివిల్ జడ్జిగా మత్యం రోహిత్ ఎంపికైయ్యారు. శుక్రవారం హైకోర్టు విడుదల చేసిన సివిల్ జడ్జ్ ఫలితాలలో ఓపెన్ క్యాటగిరిలో జూనియర్ సివిల్ జడ్జిగా బంగారుపాలెం మండలం ముంగరమడుగు గ్రామానికి చెందిన మత్యం రోహిత్ ఎంపికైయ్యారు. ఇతను విద్యాభ్యాసం ఒకటవ తరగతి నుండి 5వ తరగతి వరకు బంగారుపాళ్యంలోని సరోజినీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు తిరుపతిలోని బ్రిలియన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల ఇంటర్మీడియట్ విజయవాడలోని చైతన్య కళాశాలలో, లా డాక్టర్ అంబేద్కర్ గ్లోబల్ లా ఇన్స్టిట్యూట్ తిరుపతిలో నందు 2022లో లా పూర్తి చేశారు. తిరుపతిలో న్యాయవాదిగా ప్రాక్టీస్ కొనసాగిస్తూ ఏపీ హైకోర్టు 2023లో నిర్వహించిన సివిల్ జడ్జ్ పరీక్షలలో విజయం సాధించి జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపికవడం పట్ల ముంగరమడుగు గ్రామంలో కుటుంబ సభ్యులు గ్రామస్తు సంబరాలు నిర్వహించి రోహిత్‌కు అభినందనలు తెలిపారు. ఇతని తండ్రి దేవానంద తిరుపతిలోని లెప్రసీ ఎయిడ్స్ అండ్ టీబీ విభాగంలో సూపర్వైజర్‌గా విధులు చేపడుతూ రోహిత్‌ను చదివించారు. ఉన్నత ఆశాయాలతో ఎదుగుతున్న రోహిత్‌ను పలువురు అభినందించారు.

# మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం: డిప్యూటీ సీఎం





మహిళలకు చెక్కు అందిస్తున్న డిప్యూటీ సీఎం

చెక్కు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే వెంకటేగౌడ

**ప్రజాశక్తి-కార్వేటినగరం, గంగాధరనెల్లూరు:** మహిళా సాధికారతే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని డిప్యూటీ సీఎం నారాయణస్వామి అన్నారు. శనివారం స్థానిక ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలో ఆసరా విజయోత్సవ వేడుకలను డిప్యూటీ సీఎం, ఎంపీపీ లతబాలాజీ ఆధ్వర్యంలో ప్రారంభించారు. డిప్యూటీ సీఎం మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందినప్పుడే కుటుంబాలు ఆర్థిక పరిపుష్టి సాధ్యమన్నారు. కుల, మత, రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నట్లు చెప్పారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీని మరో సారి గెలిపించాలని కోరారు. వైఎస్సార్ ఆసరా చెక్కును అందజేశారు. అదేవిధంగా గంగాధరనెల్లూరు మండలంలోని ఎంపీడీవో కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో మహిళలకు ఆసరా చెక్కును అందజేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ శేఖర్రాజు, సర్పంచ్ ధనంజయవర్మ, వైఎంపీపీ కార్తీర్రెడ్డి, కోఆప్షన్ సభ్యులు పట్నం ప్రభాకర్‌రెడ్డి, ఎంపీడీవో మోహనమురళీ, తహసీల్దార్ రవిరాజు, ఏపీఎం విజయకుమార్, తదితరులు పాల్గొన్నారు.

**పెద్దపంజాణి:** మహిళల ఆర్థిక భరోసా కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందని ఎమ్మెల్యే వెంకటేగౌడ అన్నారు. శనివారం స్థానిక తహశీల్దార్ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమం ద్వారా వైఎస్సార్ ఆసరా చెక్కును లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుసకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో నాయకులు ఆర్వీఎస్ బోస్, ఎంపీపీ రెడ్డప్ప, జెడ్పిటిసి సుష్మ కీర్తి, మండల కన్వీనర్ భాగారెడ్డి, వైస్ ఎంపీపీలు,మాజీ సింగల్ విండో చైర్మన్ శంకరప్ప, జిల్లా కార్యదర్శి తమ్మిరెడ్డి, ప్రజాప్రతినిధిలు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# ప్రతిఫలించిన ప్రతిభ

- జిల్లా స్థాయికి ఎంపికైన బ్యాడ్మింటన్ బాలికల జట్టు
- క్రీడాకారులకు అభినందనల వెల్లువ

జిల్లా స్థాయికి ఎంపికైన జట్టు

**ప్రజాశక్తి-పెద్దపంజాణి:** పల్లెలో దాగిన క్రీడా ప్రతిభ ప్రతిఫలించింది. గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయికి బ్యాడ్మింటన్ బాలికల జట్టు ఎంపికైంది. పలమనేరు నియోజకవర్గ స్థాయి బ్యాడ్మింటన్ బాలికల విభాగంలో జరిగిన పోటీలలో జిల్లాస్థాయికి పెద్దపంజాణి మండలం నాగిరెడ్డిపల్లె పంచాయతీకి చెందిన జట్టు ఎంపికైనట్లు పలమనేరు ఎంపీడీఓ విద్యాసాగర్ తెలిపారు. శనివారం పలమనేరు వేదికగా జరిగిన నియోజకవర్గం బ్యాడ్మింటన్ బాలికల విభాగం పోటీలలో పెద్దపంజాణి, గంగవరం, వికోట, బైరెడ్డిపల్లి, పలమనేరు జట్లు పాల్గొనగా పెద్దపంజాణి జట్టు ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. అలాగే పలమనేరు ద్వితీయ, బైరెడ్డిపల్లి తృతీయ స్థానాలలో గెలుపొందినట్లు తెలిపారు. ఇక బాలుర బాడ్మింటన్ విభాగంలో పలమనేరు, గంగవరం, పెద్దపంజాణి, వీకోట, బైరెడ్డిపల్లి మండలాలకు చెందిన క్రీడాకారులు పాల్గొనగా బైరెడ్డిపల్లి మండలం జట్టు ప్రథమ స్థానంలోనూ, పలమనేరు మండలం ద్వితీయ స్థానంలోనూ, పెద్దపంజాణి మండలం తృతీయ స్థానంలోనూ గెలుపొందినట్లు తెలిపారు. త్వరలోనే గెలుపొందిన జట్లకు నగదు బహుమతి కూడా అందజేయడం జరుగుతుందన్నారు. ఈ క్రీడా పోటీలలో ఇండోర్ స్టేడియం ఓనర్ సత్యప్రకాష్, పీడీలు సురేష్, శశిప్రకాష్, నూరుద్దీన్, శ్రీనివాసులు, అజీమ్, షమీ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎలక్ట్రీషియన్ డే

**ప్రజాశక్తి-నగరి:** థామస్‌ఆల్వా ఎడిషన్ బల్బు కనుగొన్న రోజును పురస్కరించుకొని ఎలక్ట్రీషియన్ డేను నగరి ఎలక్ట్రికల్ అసోసియేషన్ సభ్యులు శనివారం ఘనంగా నిర్వహించుకున్నారు. థామస్ ఆల్వా ఎడిషన్‌కు జోహార్ చెబుతూ కేక్ కత్తిరించి సంబరాలు చేసుకున్నారు. అసోసియేషన్ ఐక్యత వర్ధిల్లాలని నినాధాలు చేశారు. నగరి అసోసియేషన్ అధ్యక్షులు ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ చీకటి ప్రపంచానికి వెలుగునిచ్చిన థామస్ ఆల్వాఎడిసన్ ప్రతి ఎలక్ట్రీషియన్‌కు ఆదర్శమన్నారు. అందుకే ఆయన బల్బు కనుగొన్న రోజును తాము ఎలక్ట్రీషియన్‌డేగా జరుపుకుంటున్నామన్నారు. వివిద చోట్ల నిరాశ్రయులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో సంఘ కార్యదర్శి ఇంద్రయ్య, ట్రెజరర్ దామోదరం, సభ్యులు రవి, కుమార్, బాషా, ఈశ్వరన్, మురళి, ప్రభు, నీలగండన్, వెంకటముని పాల్గొన్నారు.

## గజేంద్రబాబుకు ఉత్తమ అవార్డు



సేవా అవార్డును అందుకుంటున్న లైబ్రేరియన్

**ప్రజాశక్తి-గంగాధరనెల్లూరు:** జీడీ నెల్లూరు మండల కేంద్రంలోని లైబ్రరీలో పనిచేస్తున్న ఎం. గజేంద్రబాబు తన విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ చేతుల మీదుగా ఉత్తమ అవార్డును ఎం. గజేంద్ర బాబు అందుకున్నారు. ఈ సందర్భంగా లైబ్రరీకి వచ్చిన పాఠకులు, సిబ్బంది, సహచరులు ఆయనకు శనివారం అభినందనలు తెలియజేశారు.

## ముగిసిన డీప్ లెర్నింగ్ స్కిల్ అడ్వాన్స్‌డ్ వర్క్ షాప్

**ప్రజాశక్తి- నారాయణవనం:** స్థానిక సిద్ధార్థ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ డిపార్ట్మెంట్ ఆఫ్ సిఎస్ఇ నిర్వహించిన డీప్ లెర్నింగ్ ( స్కిల్ అడ్వాన్స్ కోర్స్) ఐదు రోజుల శిక్షణ విజయవంతంగా పూర్తి అయ్యింది. ఇందులో భాగంగా నాల్గవ సంవత్సరం సిఎస్ఈ, సిఎస్ఎం, సిఐసిసి ఎస్ఐటి విద్యార్థులు డీప్ లెర్నింగ్‌లోని ఎన్నో మెలకువలను ప్రముఖ కంపెనీల అనుభవం కలిగిన వారి వద్ద నేర్చుకున్నారు. ఇందులో భాగంగా కళాశాల అధినేత డాక్టర్ కొండూరు అశోక్ రాజు ఇలాంటి ఇన్నోవేటివ్ వర్క్ షాప్‌లు నిర్వహణకు ఎప్పుడూ ప్రోత్సాహం అందిస్తామని తెలిపారు. వర్క్ షాప్ ముగింపు కార్యక్రమంలో డైరెక్టర్ డాక్టర్ పి సుబ్బరాజు , కళాశాలల ప్రిన్సిపాల్స్ డాక్టర్ కెచంద్రశేఖర్ రెడ్డి , డాక్టర్ ఎం జనార్ధన్ రాజు , వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి.జి గోపీనాథ్, సిఎస్ఈ హెచ్‌ఓడి అండ్ ప్రొఫెసర్ డాక్టర్ బి గీతా వాణి , సిఎస్ఐ టి హెచ్‌ఓడి బి రాజ కుమార్, వర్క్ షాప్ కోఆర్డినేటర్ డాక్టర్ ఆర్‌జి కుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు తమలోని సృజనాత్మక శక్తిని వెలికి తీసి, వృత్తి నైపుణ్యాలను పెంపొందించుకొని ఉద్యోగం పొందడానికి సహాయపడు తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సాఫ్ట్వేర్ కంపెనీల నుంచి దాసరి అర్జున్ రెడ్డి, పురం చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## ఏరియా ఆసుపత్రిలో ఆధునిక వైద్య సేవలు: ఎమ్మెల్యే

**ప్రజాశక్తి-శ్రీకాళహస్తి :** శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రిలో ఆధునిక వైద్య సేవలు అందుబాటులో తెచ్చినట్లు ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి తెలిపారు. నాడు-నేడు కింద నాబార్డు నిధులు రూ.12 కోట్లు వెచ్చించి పూర్తిచేసిన ఆసుపత్రి అభివృద్ధి పనులను శనివారం ఎమ్మెల్యే ప్రారంభించారు. శ్రీకాళహస్తి ప్రజలతోపాటు తూర్పు మండలాల ప్రజలకు మెరుగైన ఉచిత వైద్యం అందాలనే గొప్ప లక్ష్యంతో 1999లో ఏరియా ఆసుపత్రి ప్రారంభమైందని తెలిపారు. ఆసుపత్రుల అభివృద్ధికి పెద్ద పీట వేసిన సీఎం జగన్ మోహన్ రెడ్డి శ్రీకాళహస్తికీ అధిక ప్రాధాన్యత ఇచ్చారన్నారు. ప్రజలు ఏరియా ఆసుపత్రి సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఏరియా ఆసుపత్రిలో పనిచేస్తూ ఉత్తమ సేవలందించిన డాక్టర్లను, సిబ్బందిని అభినందించి సత్కరించారు. ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ విజయలక్ష్మి, ట్రస్ట్ బోర్డు బోర్డు చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, గుమ్మడి బాలకృష్ణయ్య, పగడాల రాజు, భాస్కర్ ముదిరాజ్, చిట్టి వేలు జయగోపాల్, పీఎం చంద్ర, శివకుమార్ యాదవ్, పటాన్ ఫరీద్ పాల్గొన్నారు.

## అతివేగంతో ప్రమాదాలు: ఎంవిఐ

**ప్రజాశక్తి-శ్రీకాళహస్తి:** అతివేగం కారణంగానే రోడ్డు ప్రమాదాలు అధికంగా చోటు చేసుకుంటున్నాయని శ్రీకాళహస్తి మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ దామోదర నాయుడు అన్నారు. జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా శనివారం విక్రమ్ జూనియర్ కళాశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన దామోదర్ నాయుడు మాట్లాడుతూ మానవ తప్పిదాల వల్ల నిత్యం రహదారి ప్రమాదాలు చోటు చేసుకుం టున్నాయని తగిన జాగ్రత్తలు పాటించి రహదారి ప్రమాదాలను నివారించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని, కారులో ప్రయాణించేవారు సీటు బెల్టు ధరించా లని తెలిపారు. అనంతరం ప్రజలకు రహదారి భద్రత పై కరపత్రాలు పంపిణీ చేశారు.

# ఎలక్ట్రికల్ కార్మికుల ర్యాలీ

**ప్రజాశక్తి-పాకాల:** థామస్ విద్యుత్ బల్బు కనుగొన్న దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం పాకాలలో ప్రైవేట్ ఎలక్ట్రికల్ కార్మికులు ర్యాలీ నిర్వహించారు. స్థానిక ఆర్టీసీ బస్టాండ్ నుండి చిత్తూరు రోడ్డు కూడలి వరకు ప్రైవేట్ విద్యుత్ కార్మికులు మండల ఎలక్ట్రికల్ అధ్యక్షుడు ఎస్ సేభాష్టియన్, ఉపాధ్యక్షుడు ముని కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఎలక్ట్రికల్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ముని కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వాలతో పోరాడి సాధించుకున్న కార్మికుల హక్కులను ప్రస్తుత ప్రభుత్వాలు కొత్త జీఓలు ప్రవేశపెట్టి కార్మికుల హక్కులను హరింప చేస్తున్నాయని వీటిని రద్దుచేసి కార్మికులకు తగిన విధంగా న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మధుసూదనరావు, మండల ఎలక్ట్రికల్ సెక్రటరీ వెంకటేష్, వెంకటరామరెడ్డి, పురుషోత్తం రెడ్డి, భాస్కర్, బాలాజీ, షబ్బీర్, లోకనాథ్ సింగ్, శంకర్, కార్మికులు పాల్గొన్నారు.

# వీవోఏల సమావేశం

**ప్రజాశక్తి -నాయుడుపేట:** నాయుడుపేట సుందర్ రామిరెడ్డి భవన్ లోని సిఐటియు కార్యాలయంలో వివోఏలు జనరల్ బాడీ సమావేశం శనివారం నిర్వహించారు. ఓజిలి,పెళ్ళకూరు, నాయుడుపేట, సూళ్లూరుపేట, దొరవారి సత్రం మండలాల వివోఏలు ఈ జనరల్ బాడీ సమావేశం పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివోఏలు జిల్లా అధ్యక్షులు నాగేశ్వరరావు, సిఐటియు జిల్లా కార్యదర్శి శివకవి ముకుందా మాట్లాడుతూ వివోఏలు లకు కనీస వేతనం ఉద్యోగ భద్రత లేదని జగనన్న ప్రభుత్వం అధికారానికి రావడంతో 5000 జీతం పెంచారని ఎంతో సంతోషించామని, కానీ వెట్టిచాకిరీ చేయిస్తుండడం ఊహించలేకపోయామన్నారు. ప్రభుత్వం తరపున ఫోన్లు ఇవ్వకపోవడం కాకుండా వారి డబ్బులతో డేటాలు వేయించుకొని 30 వేలుపెట్టి పని చేయాలంటే వచ్చే వేతనం డబ్బులు కూడా చాలడం లేదని, టవరు రాక నానా ఇబ్బందులు పడుతున్నామని రాజకీయ నాయకులు మీటింగులకు జన సమీకరణ చేయడం అనేక రకాల పనులు చేసిన పని వేతనం మాత్రం సంఘ బంధం అకౌంట్లో పడితే ఆ డబ్బు తీసుకోవడానికి అధికా రుల సంతకాల కోసం వివోఏలు జనరల్ బాడీ సమావేశం శనివారం నిర్వహించారు. తిప్పలు పడుతున్నారు. వెంట నే తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించేంతవరకు పోరాటాలకు సంసిద్ధం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆశా జిల్లా కార్యదర్శి పి లక్ష్మీ, మధ్యాహ్న భోజనం కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి విజయమ్మ, ఐద్వా కన్వీనర్ చంద్రకళ, వివో ఏలు సభ్యులు సుభాషినమ్మ,వజ్రమ్మ, ప్రసన్న, సుభాషిణి, సునీత, ప్రసన్న పాల్గొన్నారు.

# ఉత్తమ పనితీరుకు 'ప్రశంస'

ప్రశంసా పత్రం అందుకుంటున్న తహశీల్దార్

**ప్రజాశక్తి-సోమల:** మండలానికి చెందిన పలువురు ప్రభుత్వ ఉద్యోగులు 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం పలమనేరు ఆర్‌డీవో మనోజ్‌రెడ్డి చేతుల మీదుగా ప్రశంసా ప్రతాలను అందుకున్నారు. తహశీల్దార్ శ్యాంప్రసాద్ రెడ్డి, ఎలక్షన్ ఆపరేటర్ బి.రవి, విఆర్‌ఓ శ్రీనివాసులు, వీఆర్‌ఏ యువరాజ్ ప్రశంసా పత్రాలు అందుకున్నారు. అదేవిధంగా కామిరెడ్డివారిపల్లి పంచాయతీ కార్యదర్శి లోకేష్, ఎంపీడీవో కార్యాలయంలో డేటా ఎంట్రీ ఆపరేటర్ సోమశేఖర్‌లు జిల్లా పంచాయతీ అధికారిని లక్ష్మీదేవి నుండి ప్రశంస పత్రాలు అందుకున్నట్లు తెలిపారు. శనివారం పలువురు అభినందించారు.

# సంక్షిప్త వార్తలు

## నిత్యావసర సరుకులు పంపిణీ

**ప్రజాశక్తి - గూడూరు టౌన్ :** గూడూరు లోని డిఎన్ఆర్ కమ్యూనిటీ హాల్లో రోటరీ క్లబ్ గూడూరు వెస్ట్ 'ప్రత్యేక ప్రతిభావంతులకు భరోసా' శనివారం నిర్వహించారు. గూడూరు పట్టణంలోని డిఎన్ఆర్ కమ్యూనిటీ హాల్లో రోటరీ క్లబ్ గూడూరు వెస్ట్ నిర్వహించిన ప్రత్యేక ప్రతిభావంతులకు భరోసా కార్యక్రమంలో ఎంపిక చేసిన ప్రత్యేక ప్రతిభావంతులకు నిత్యావసర సరు కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గూడూరు పట్టణ వైసిపి అధ్యక్షుడు శ్రీనివాసులు మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల నుండి ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడం శుభ పరిణామమని, భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలను మరింత విస్తృత పరిచాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ రొటేరియన్ గోపాల్ రెడ్డి క్లబ్ అధ్యక్షుడు సనత్ కుమార్ రెడ్డి, ధనుంజయ రెడ్డి పాల్గొన్నారు.

## ప్రత్యేక ప్రతిభావంతుడి పాదయాత్ర

**ప్రజాశక్తి -రామచంద్రపురం ( చంద్రగిరి):** రాష్ట్రంలో టిడిపి అధికారంలోకి రావాలని, బాబు ముఖ్యమంత్రిగా, పులివర్తి నాని ఎమ్మెల్యే అభ్యర్థిగా గెలవాలని ఆకాంక్షిస్తూ తిరుపతి రూరల్ మండలం పెరుమాలపల్లి గ్రామానికి చెందిన ప్రత్యేక ప్రతిభావంతుడు జీవన్ కుమార్ రెడ్డి శనివారం తిరుమలకు పాదయాత్ర చేపట్టాడు. శనివారం ఉదయం జీవన్ కుమార్ రెడ్డి శ్రీవారి మెట్టు వద్ద పూజలు నిర్వహించి అనంతరం మెట్ల మార్గం ద్వారా నడకదారిన తిరుమలకు వెళ్లి శ్రీవారిని దర్శించుకుంటానని తెలిపారు.

## నేడు 'జయహో బిసి' సభ: టిడిపి

**ప్రజాశక్తి -రామచంద్రాపురం:** చంద్రగిరి నియోజకవర్గం, రామచంద్రాపురం మండలంలో ఆదివారం ఉదయం 10 గంటలకు మండల టిడిపి ఆధ్వర్యంలో 'జయహో బిసి' కార్యక్రమం నిర్వహించనున్నట్లు మండల టిడిపి అధ్యక్షుడు ఎం తిరుమలరెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని, తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షుడు జి నరసింహ యాదవ్, టిడిపి సీనియర్ బీసీ నేత సి ఆర్ రాజన్ లు ముఖ్య అతిథులుగా హాజరు కానున్నట్లు ఆయన తెలిపారు. బీసీలను చైతన్యపరిచి , రానున్న సాధారణ ఎన్నికల్లో బీసీ లందరూ తమ పార్టీకి అండగా నిలిచేలా 'జయహో బీసి' చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమానికి మండలంలోని బీసీలందరూ హాజరుకావాలని పిలుపు నిచ్చారు.

**తిరుపతి(మంగళం):** టిడిపిలో బీసీలు అందరూ ఒక తాటిపై ఉన్నామని, ఆ ఐక్యతను దెబ్బతీయడానికి వైసిపిలోని కొందరు ప్రయత్నించడం హేయమైన చర్యని టిడిపి బీసీ సెల్ సాధికార కమిటీ నాయకులు జగన్నాథం అన్నారు. ఆదివారం తిరుపతి నగర పరిధిలోని ఓ ప్రైవేటు హోటల్లో జయహో బిసి సభను నిర్వహిస్తున్నామన్నారు. శనివారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ శుక్రవారం టిడిపిలోని 28 బిసి కులాలకు సంబంధించిన వ్యక్తులు కలసికట్టుగా బీసీ కులాల అభివృద్ధికి రావలసిన నిధులు, అభివృద్ధి ప్రయోజనాల కోసం సమావేశం ఏర్పాటు చేసుకుంటే దాన్ని వక్రీకరిస్తూ ఫొటోలు మార్ఫింగ్ చేసి సోషల్ మీడియా వేదికగా సర్క్యులేట్ చేయడం సమంజసం కాదన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరాములు, పెరుమాళ్ మధు, అర్జున్ యాదవ్ పాల్గొన్నారు.

## ఘనంగా 'పద్మావతి' విద్యాలయం వార్షికోత్సవం

**ప్రజాశక్తి-తడ:** తడ మండలం లోని పులివేంద్రలో వున్న పద్మావతి విద్యాలయం వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా విద్యాలయ ఎండీ శివ్ కే దివాన్, కుటుంబ సభ్యులు, మేనేజింగ్ ట్రస్టీ పి యల్ లక్ష్మీ నారాయణన్ విచ్చేశారు. అతిథులకు విద్యాలయ కరస్పాండెంట్ వరలక్ష్మీ, ప్రిన్సిపాల్ సంజయ్ కుమార్ పాండ సాదర స్వాగతం పలికారు. విద్యార్థివిద్యార్థిలనుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. అనంతరం ఆటల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలలో గెలుపొందిన విద్యార్థులకు అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందించారు. పిఈటి కే తనూష్, ఏ ఓ వెంకటేశ్వర్లు యాదవ్ కార్యక్రమ ఏర్పాట్లను పర్యవేక్షించి ఏ ఇబ్బందులూ లేకుండా చూసుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, టీచర్లు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## 'అక్రమ మైనింగ్ దారులపై చర్యలు తీసుకోవాలి'

**ప్రజాశక్తి-రేణిగుంట:** కరకంబాడి గ్రామ లెక్కల సర్వేనెంబర్ 153/1 146 ఎకరాల ప్రభుత్వ భూమిలో అక్రమంగా మైనింగ్ చేస్తున్న సిద్దుల రవిపై మైనింగ్ యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకుంటూ కేసులు నమోదు చేయాలని కరకంబాడి పంచాయతీ ఇండ్ల సాధన పోరాట సంఘం అధ్యక్షురాలు సత్యశ్రీ శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సర్వే నెంబర్ ప్రభుత్వ భూమి అని రేణిగుంట తహశీల్దారు ఒప్పుకున్న నేపథ్యంలో ఈ సర్వే నంబర్లు పేదలు వేసుకున్న గుడిసెలు వేసుకున్నారని, పేద ప్రజలకు ప్రభుత్వం ఇంటి స్థలాలు మంజూరు చేయాలని, ఎప్పటిలోపు చేస్తారో మీడియా సమావేశం నిర్వహించి బహిరంగంగా ప్రకటించాలన్నారు. అక్రమ మైనింగ్ దారుడు సిద్దుల రవి మైనింగ్ ఉపయోగించిన హిటాచి యంత్రాలను సీజ్ చేసి సంబంధిత శాఖ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఆయన నుంచి ఈ స్థలాలలో పేదలకు పట్టాలు మంజూరు చేస్తేనే భూ పోరాటం ఆపుతామన్నారు.

## 'జనాభా- విద్య' ప్రాముఖ్యతపై అవగాహన

**ప్రజాశక్తి - క్యాంపస్ :** శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని జనాభా విద్య విభాగం, సోషల్ వర్క్ సబ్జెక్టుకు విక్రమ సింహపురి యూనివర్సిటీ సోషల్ వర్క్ విభాగానికి చెందిన అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ కే.సునీత పాపులేషన్ విభాగంలో జనాభా విద్య ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జనాభా విద్య ప్రాముఖ్యత, సంఘసంక్షేమ కార్యకర్తల వారి ప్రాముఖ్యతను గురించి పిల్లలకు వివరించారు. భారతదేశ జనాభా ప్రధాన సమస్యలైనా యువత, వృద్ధాప్య, స్త్రీ, శిశు సంక్షేమాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ డి సాయి సుజాత, హెడ్ డాక్టర్ టి చంద్రశేఖరయ్య, అకాడమిక్ కన్సల్టెంట్లు గెస్ట్ ఫ్యాకల్టీ స్టూడెంట్స్ పాల్గొన్నారు.

## శాలివాహన కమిటీ నియామకం

**ప్రజాశక్తి -తిరుపతి(మంగళం):** తిరుపతి అసెంబ్లీ నియోజకవర్గ శాలివాహన కమిటీని అసెంబ్లీ ఇన్‌ఛార్జి మన్నూరు సుగుణమ్మ ఆధ్వర్యంలో తిరుపతి పార్లమెంటు బీసీ శాలివాహన సాధికార సమితి అధ్యక్షులు ఆముదాల తులసీదాస్ ప్రకటించారు. తిరుపతి అసెంబ్లీ శాలివాహన కమిటీ అధ్యక్షులుగా పి.రెడెప్ప, కార్యదర్శిగా జి.నిరంజన్, గౌరవ సలహాదారుగా కే.ధనలక్ష్మి, కార్యనిర్వహక కార్యదర్శిగా గురవయ్య, వర్కింగ్ ప్రెసిడెంటుగా డి.లక్ష్మయ్యతో నూతన కమిటీని ఏర్పాటు చేశామని తులసిదాస్ తెలిపారు.

## 'ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలు. ప్రారంభం

**ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ :** ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'ఆడుదాం ఆంధ్ర' క్రీడా పోటీలను నగరి నియోజకవర్గ . పుత్తూరు పట్టణంలోని స్థానిక ఎస్ఆర్ఎస్ ప్రభుత్వ పాఠశాల ఆవరణంలో మంత్రి ఆర్కే రోజా వాలీబాల్ ఆడి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలలో విద్యార్థులు యువకులు ఆరోగ్యంగా ఉండాలని ఉద్దేశంతో క్రీడా పోటీలు నిర్వహిస్తున్నారని వాటిని ప్రతి ఒక్కరూ సద్వి నిచేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కే ఎల్ ఎన్ రెడ్డి, ఎంపీడీవో ప్రసాద్, మున్సిపల్ చైర్మన్ ఏ హరి, వైస్ చైర్మన్లు డీ జయ ప్రకాష్, డి శంకర్, వైసీపీ నాయకులు కౌన్సిలర్లు. అధికారులు పాల్గొన్నారు.

## కుక్కల బెడద ఆగేదెప్పుడో..?

**ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ :** వడమాల పేట మండలంలోని. ఎస్‌బిఆర్ పురం గ్రామ పంచాయతీలో కుక్కలు ప్రజలను బెంబేలెత్తిస్తున్నాయి. సుమారు గ్రామంలో 500కు పైగా కుక్కలు తిరుగుతున్నాయి. ఇవి పగలు, రాత్రి తేడా లేకుండా మనుషులు, వాహన చోదకులు, పిల్లలు, వృద్ధుల వెంట పడి తరుముతున్నాయి. ఈ కారణంగా గ్రామంలోని వీధుల్లో నడిచి వెళ్లాలన్నా భయం గుప్పెట్లో పెట్టుకుని వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది.

**సంతాన నిరోధక శస్త్ర చికిత్సలు నిల్**

కుక్కలు అధికంగా వున్న ప్రదేశాల్లో సంబంధిత వైద్యుల పర్యవేక్షణలో కుక్కలకు సంతాన నిరోధక శస్త్ర చికిత్సలు చేసి కుక్కల బెడదను నివారించాల్సి వుంది. అయితే గ్రామాధికారులు ఇవేమీ తమకు పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. ఫలితంగా ఎస్‌బిఆర్ పురంలో వీధుల్లో మనుషుల కన్నా కుక్కలు అధికంగా కనిపిస్తు న్నాయి. ఇవి రాత్రి వేళల్లో మనుషుల వెంట పడి తరుముకుంటున్నాయని, పిల్లలు, వృద్ధులు, మహిళలు కుక్క కాట్ల బారిన పడి ఆందోళ నకు గురవుతున్నారు.

**ఫిర్యాదు చేసినా ఫలితం శూన్యం**

తమకు కుక్కల బెడద అధికంగా వుందని గతంలోసంబంధిత అధికారు లకు ఫిర్యాదు చేసినా ఎలాంటి స్పందన లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే అధికారులు స్పందించాలని కోరుతున్నారు.